క్లుప్తంగా

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీనివాస్

చింతపల్లి : బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చింతపల్లి మండలం కుర్రంపల్లి గ్రామానికి చెందిన దావా శ్రీనివాస్‌ను నియమించినట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ మంగళవార ఒక ప్రటకలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బీజేపీ జిల్లా అధ్యక్షులుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్

హాలియా : ఈనెల 17నుంచి సంగారెడ్డి జిల్లాలో నిర్వహించే అండర్ -19 విభాగం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక ఆకాంక్ష హైస్కూల్‌కు చెందిన విద్యార్థి బ్రహ్మం ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్ మోదాల రవీందర్ తెలిపారు. రాష్ట్ర పోటీలకు బ్రహ్మం ఎంపిక వ్వడం చాలా గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి బ్రహ్మం పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటీ ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని యాద్గార్ పల్లి వద్ద మంగళవారం మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ దోరేపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా తడకమళ్ల గ్రామం నుంచి మిర్యాలగూడవైపు వస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ ఆయా మృతి


శివమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా లావూడీ శివమ్మ(73) అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు సుజిత కల్లెపల్లి గ్రామానికి వెళ్లి శివమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30ఏళ్లుగా అంగన్‌వాడీ ఆయాగా ఎంతో సేవలను అందిస్తున్న శివమ్మను ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాను చెల్లించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఆమె వెంట ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండీ సయీద్, సీపీఐ మండల పార్టీ కార్యదర్శి లింగానాయక్ పాల్గొన్నారు.

పశు గర్భకోశ పరీక్ష, చికిత్స శిబిరం


పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొండమల్లేపల్లి : మండలంలోని దోనియాల గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి గంధం నాగయ్య ఆధ్వర్యంలో గర్భకోశ పరీక్ష నిర్వహించారు. అలాగే ఆవులు, గేదెలకు సుడి పరీక్ష, గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కృత్రిమ గర్భాదారణ వలన రైతులకు మంచి లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చిరుమర్తి రవికిరణ్, గోపాలమిత్ర భూతరాజు, సైదులు, రైతులు చంద్రమౌళి, లచ్చయ్య, రాజు, సీనయ్య, నరసింహ, కొండలు, అంజయ్య, శివనాయక్, వెంకటమ్మ, రాజు, వెంకన్న, చంద్రయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున బుధవారం నల్లగొండ పట్టణంలోని సతీష్‌నగర్, బస్టాండ్, దారుషాఫా కాలనీ, డాక్టర్స్ కాలనీలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమస్యాత్మక కేంద్రాలపై శ్రద్ధ వహించాలి

- శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్


నిడమనూరు : సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్


హాలియా : డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నిడమనూరు : సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఆర్‌ఓ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల , సమస్యాత్మకం కేంద్రాలు, మోడల్ కోడ్, ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుకున్నారు. సీ విజిల్ ద్వారా ఐదు ఫిర్యాదులు, పోస్టర్, గోడ రాతలు, జెండాల గురించి వచ్చాయని, వాటిని పరిష్కరించినట్లు ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. తనిఖీల్లో హాలియాలో రూ.30లక్షలు, త్రిపురారంలో రూ.10లక్షలు, నిడమనూరు రూ.3లక్షలు సరైన అధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును స్వాధీనం చేసుకున్నట్లు హాలియా సీఐ గాంధీ తెలిపారు. నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రం, మహిళలు, దివ్యాంగులకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలపై చర్చించారు. బెల్ట్ షాపులు ఉంటే అన్నింటినీ మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ ఓటింగ్ శాతం నమోదైన కేంద్రాలపై దృష్టిపెట్టాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిడమనూరులో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయం, సహాయ వ్యయ పర్యవేక్షక పరిశీలకులు, అకౌంటింగ్ టీం, వీవీపీటీ సీ. విజిల్ ఏక గవాక్ష పద్దతిలో సువిధ ద్వారా రాలీలు, సమావేశాలకు వాహనాలకు అనుమతుల సెల్‌లను కలెక్టర్ పరిశీలించారు. సమీక్ష సమావేశంలో నియోజవకవర్గ ఎన్నికల అధికారి జె. శ్రీనివాస్, సహాయ ఎన్నికల అధికారి, తహసీల్దార్ కృష్ణయ్య, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు ప్రమోద్‌కుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

హాలియా : రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా హాలియా పట్టణంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల భవనంలో ఏర్పాటు చేయనున్న ప్రతిపాదిత డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటీఐ కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి సంబంధించిన అధికారులను సూచనలు, సలహాలు చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లో గదులు పరిశీలించి ఈవీఎం భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించి బ్యారీకేడ్ల ఏర్పాటు విషయంపై అధికారులకు సూచనలు చేశారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, అదనపు ఈవీఎంలను భద్రపర్చడానికి సరైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈవీఎం కమీషనింగ్‌కి అనువైన హాల్‌ను ఏర్పాటు చేయాలని, భోజనాలు, కౌంటర్లు, టాయిలెట్ సదుపాయాలు, తదితర ఏర్పాట్లపై కలెక్టర్ కర్ణన్ అధికారులు సూచనలు చేశారు.

డీటీసీపీ లే అవుట్ స్థలం పరిశీలన

అనుముల శివారులో డీటీసీపీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న శాగం మంగమ్మ, మోహనాచారి లే అవుట్ స్థలాన్ని కలెక్టర్ కర్ణన్ పరిశీలించారు. డీటీసీపీ అనుమతికి రోడ్లు, ఓపెన్ స్పేస్ నిబంధనలు పాటించి అనుమతి కోసం నివేదించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, తహసీల్దార్ జయశ్రీ, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే సీఎం కేసీఆర్‌ది ఆదర్శ పాలన

- మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల మండలం ఇర్కిగూడెంలో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : దేశంలోనే ఆదర్శవంతమైన పాలన సీఎం కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం దామరచర్ల మండలం వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి శివలింగానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వాడపల్లి, ఇర్కిగూడెం, నర్సాపురం, రాజగట్టు గ్రామాల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు బీఆర్ఎస్ ప్రగతి యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి ప్రత్యేక నిధుల ద్వారా ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి భూమిని సేకరించి, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు భూ నిర్వాసితులకు హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంసీ వైస్ చైర్మన్ దుర్గంపుడి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, ఎంపీపీ నందిని రవితేజ, జెడ్పీటీసీ లలితహాతిరాం, వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సర్పంచులు కొండూటి మాధవి, నాగేంద్రం, వేణుగోపాల్, గజ్జల వరలక్ష్మిలింగారెడ్డి, ఎంపీటీసీ అనంతలక్ష్మి, మాలోతు మంగ పాల్గొన్నారు.

ఓంకార్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపక అధ్యక్షులు మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లిలో నిర్వహించారు. ఈసందర్భంగా ఓంకార్ చిత్రపటానికి ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఓంకార్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు గోపి, కాశి, జ్యోతి, వీరన్న, భరత్, కిరణ్, మౌనిక, సందీప్, వెంకటయ్య పాల్గొన్నారు.

చంద్రయ్య సేవలు మరువలేనివి


డిండి : శాంతాబాయి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య స్మారక స్థూపాన్ని మంగళవారం వింజమూరు గ్రామంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రయ్య బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బీల్యానాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, వింజమూరి రవి, లలితబాయి, బిచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

శాంతాబాయి మృతి బాధాకరం

డిండి : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లితండాకు చెందిన మాజీ సర్పంచ్ శాంతబాయి మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఆయన శాంతబాయి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరమార్శించారు. ఆయన వెంట బీల్యానాయక్, పేర్వాల జంగారెడ్డి, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, బీచ్యానాయక్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీరమోని సత్తయ్య మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం సత్తయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నట్వ గిరిధర్, ఎల్లంకి అశోక్, చింతకుంట్ల విజయ్‌కుమార్, మర్ల వెంకటయ్య, ఈరేటి వెంకటేశ్, వందనపు ఆంజనేయులు, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చింతపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఎం పార్టీల నుంచి 30మంది కార్యకర్తలు మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బీల్యానాయక్, నట్వ గిరిధర్, గోపిడి కిష్టారెడ్డి, ఎల్లంకి అశోక్, వందనపు ఆంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌లకు పదవుల భిక్ష పెట్టింది కాంగ్రెస్సే

- మాజీ మంత్రి జానారెడ్డి


గుర్రంపోడు : జెడ్పీటీసీ సరితా రవికుమార్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జానారెడ్డి


హాలియా : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి

గుర్రంపోడు : కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని పదే పదే ప్రశ్నించే కేసీఆర్, కేటీఆర్‌లకు పదవుల భిక్ష తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెట్టిందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్ గౌడ్‌తోపాటు, పది మంది సర్పంచ్‌లు, ఒక ఎంపీటీసీ, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కంచర్ల విజేందర్‌రెడ్డిలు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలతో ప్రజలకు ఎంతో కాలం మోసగించలేరని, హామీలను నెరవేర్చలేని బీఆర్ఎస్ పార్టీకి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దశాబ్దాలుగా తనపై విశ్వాసం ఉంచిన ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉండేందుకు తనతో తన ప్రతినిధిగా జైవీర్‌రెడ్డి సేవలందిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండి విజయానికి కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు నకిరేకల్ పుట్టిన భగత్‌కు, సాగర్‌లో పుట్టిన తనకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్‌లు వీరే..

జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్ దంపతులతో పాటు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, గుర్రంపోడు సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, ఉట్లపల్లి సర్పంచ్ షేక్ షాహిన్ మదార్‌షా, చింతగూడెం సర్పంచ్ పాల్వాయి కరుణశ్రీనయ్య, తానేదార్‌పల్లి సర్పంచ్ బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, కాచారం సర్పంచ్ భవానీ సైదులు, చేపూరు సర్పంచ్ కట్టెబోయిన విజయ్, మొసంగి సర్పంచ్ ఎనమల్ల కృష్ణప్రసాద్, కొప్పోలు సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, చామలోనిబావి సర్పంచ్ ఎరుకల రేణుశ్రీ రామలింగం, నడికూడ ఎంపీటీసీ కలకొండ అనితా కల్యాణ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బల్గూరి నగేష్‌గౌడ్, గుండెబోయిన కిరణ్, బ్రహ్మచారి, నర్సింహారావు తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు మండలకేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, చనమల్ల జగదీశ్వర్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి, కుప్ప అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

హాలియా : అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. అనుముల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. అందుకే పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 12వ వార్డుకు చెందిన జంగాలకాలనీ వాసులు కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ముసంగి వెంకటేశ్వర్లు, రావుల శ్రీనివాస్ యాదవ్, దుండిగల నరసింహ, మధు, అంజయ్య, మట్టయ్య, ఉన్నం విజయ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో గౌరవం లేకనే బీజేపీలో చేరిక


బీజేపీలో చేరుతున్న రంజిత్ యాదవ్

నిడమనూరు : సొంత పార్టీగా భావించి సేవలందించినా బీఆర్ఎస్‌లో సరైన గౌరవం లేకపోవడం వల్లనే బీజేపీలో చేరాల్సి వచ్చిందని ఎస్ఆర్ఐ మన్నెం రంజిత్ యాదవ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో బీజేపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈట ల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నోముల భగత్ నిరంకుశ, ఏక పక్ష నిర్ణయాల కారణంగా పార్టీ పూర్తిగా దెబ్బతింటుందన్నారు. సొంత సామాజిక వర్గమైన యాదవులకే పార్టీలో విలువ ఇవ్వక పోవడం వల్ల వాళ్ల నుంచే ఆయనపై వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. నియోజవకవర్గంలో పార్టీని బతికించుకోవడం కోసం అసమ్మతి తెలిపినా స్థానిక ఎమ్మెల్యే కాని, పార్టీ అధిష్టానం కాని స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు బీజేపీ ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించినందు వ్ల పార్టీలో చేరున్నట్లు తెలిపారు. తనతో పాటు మూడు వందల మంది బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలు నాయకులు బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్


ప్రచారం చేస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముదావత్ మంగ్యానాయక్ అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని గన్యానాయక్‌తండా, ఆంబోతుతండాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ముదావత్ మంగ్యానాయక్ మాట్లాడారు. సుఖ్యానా యక్, తుకారాం, ఎండీ.ఖదీర్, సేవా నాయక్, రమేశ్‌నాయక్, శివ, పంగ పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యం ఇచ్చారని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తిరమలగిరి మండలంలోని చకోళతండా, త్రిపురారం మండలంలోని కంపాసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం హాలియ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరుతున్న వారందరికీ సముచిత స్థానం కల్పించి అండగా ఉంటానన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలోను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో దత్తునాయక్, కుర్ర రాములు, గణేష్, రమావత్ తులస్య, బాలు, బలరాం, సుధాకర్, సైదులు, రావులపాటా భిక్షం, కలకొండ మల్లయ్య, వేణుతో పాటు మరికొంత మంది చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, నిమడనూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగయ్య, సత్యపాల్, జిల్లా నాయకులు బిక్షానాయక్, సర్పంచ్ స్వప్నపురుషోత్తం, యల్లాపురం తండా ఉప సర్పంచ్ హరినాయక్, నాయకులు బాబురావు, బాలునాయక్, సైదులు, సోమయ్య, మేదరి పెద వెంకయ్య, సైదులు, వెంకన్న, రవి, నాగరాజు, తిరుపతయ్య, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవిగా దుర్గామాత దర్శనం


దేవరకొండ : వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


త్రిపురారం : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

త్రిపురారం : మండల కేంద్రంలో శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మంగళవారం అన్నపూర్ణ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గా మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి,, శ్రీనివాస్, జానయ్య పాల్గొన్నారు.

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా నవరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. దేవరకొండ పట్టణంలోని ఆయా దుర్గామాత మండపాల వద్ద మంగళవారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు.పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం లో అమ్మవారు రాజరాజేశ్వరిమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి భక్తులు 108రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.

నిరుపయోగంగా వాటర్ ట్యాంకులు


కన్నెకల్లులో నిరుపయోగంగా ఉన్న ట్యాంకు

మాడుగులపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో నీటి ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. గతంలో గ్రామీణ నీటి సరఫరా పథకం కింద రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన ట్యాంకులను మిషన్ భగీరథ పథకం రాకతో పట్టించుకునే వారు కరువయ్యారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు వీటిని పర్యవేక్షించాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి చెత్త పేరుకుపోయి అధ్వానంగా కనిపిస్తున్నాయి. పైపులైన్లు పగిలి, నల్లాలు విరిగి, ప్లాంట్‌ఫాంలు ధ్వంసమై రూపురేఖలు కోల్పోయాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ట్యాంకులను వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లింగస్వామి

మర్రిగూడ : కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని మేటిచందాపురం గ్రామ పంచాయతీ పరిధి ఇందుర్తి గ్రామానికి చెందిన ఏరుకొండ లింగస్వామి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ చేతుల మీదుగా మంగళవారం లింగస్వామి నియామక పత్రం అందుకున్నారు.

మద్యం పట్టివేత

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కేశ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని జోగ్యతండాలో రమావత్ బోడ అనే వ్యక్తి బెల్టు షాపు నిర్వహిస్తుండగా సుమారు రూ.10,300 విలువైన మద్యాన్ని పట్టుకొని సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, జగన్‌నాయక్, కానిస్టేబుల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.81లక్షలు స్వాధీనం

చింతపల్లి : మండల పరిధిలో వాహన తనిఖీలో భాగంగా మంగళవారం చింతపల్లిలో రూ.1.81లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రూ.50వేలకు మించి నగదు ఉంటే ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేనిపక్షంలో సీజ్ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రపంచ అనస్తీషియా డే

నల్లగొండ టౌన్ : ప్రపంచ అనస్తీషియా డేను మంగళవారం నీలగిరి ఐఎంఏ భవన్‌లో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, డాక్టర్లు గోపాల్‌రెడ్డి, రమేష్, ప్రవీణ్, విజయ్, రాజేశ్వరి, విశ్వజ్యోతి, కీర్తి, వినోద్, ప్రశాంత్, శోభ, అవంతి, నరహరి, శోభన్‌బాబు, చైతన్య, లావణ్య, శశాంక్, శిశుపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థుల ప్రకటన


జాబితా విడుదల చేస్తున్న డీఎస్పీ నాయకులు

నల్లగొండ టౌన్ : ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్‌పీ) తరపున నల్లగొండ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను మంగళవారం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీను, రవి ప్రకటించారు. నల్లగొండ అసెంబ్లీ స్థానం నుంచి పుల్లెంల శంకర్, నకిరేకల్ నుంచి యాతాకుల వెంకన్న, నాగార్జునసాగర్ నుంచి మామిడి సైదులు(జగన్), మిర్యాలగూడ నుంచి తరి ఎల్లయ్యను బరిలో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత జాబితాను ఈ నెల 20న, మూడవ విడత జాబితాను ఈ నెల 26న ప్రకటించనున్నామని పేర్కొన్నారు. సమాజంలో 93 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల తరుపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజలంతా ధర్మసమాజ్ పార్టీకి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, వినోద్, కృష్ణయాదవ్, సతీష్ పాల్గొన్నారు.

కాలిపోయిన మీటర్‌కు కరెంటు బిల్లు

రామగిరి(నల్లగొండ): విద్యుత్ అధికారులు అడ్డగోలుగా కరెంటు బిల్లులు వేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తిప్పర్తి మండలంలోని ఎర్రగడ్డలగూడెం సర్పంచ్ ఎల్లంల శైలజాసతీష్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం సర్పంచ్ విలేకరులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీలో రెండు మోటార్లకు రెండు వేర్వేరు మీటర్లు ఉన్నాయని, ఆరు నెలల క్రితం రెండు మోటార్ల మీటర్లు కాలిపోయినా బిల్లులు వస్తున్నాయని తెలిపారు. ఎంపీడీఓ, విద్యుత్ అధికారుల దృష్టికి ఎన్నిమార్లు సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.